## మరికల్ రైతు వేదికలో చోరీ

**కంప్యూటర్,ఇతర సామాగ్రిని ఎత్తుకెళ్లిన దొంగలు**



**చౌడపూర్ ఆగస్టు20,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామ రైతు వేదిక కార్యా ల యంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రైతు వేదిక కార్యాలయానికి వేసిన తాళాలు పగలగొట్టి,కార్యాలయంలోని లక్షాయాభై వేల రూపాయల పైచిలుకు విలువగల కంప్యూటర్, సిపియు, సౌండ్ సిస్టం ఇతర కంప్యూటర్ పరికాలను దొంగలు ఎత్తుకెళ్లారు.మంగళవారం ఉదయం అటుగా వెళుతున్న గ్రామస్తులు కార్యాలయ తలుపులను గమనించగా తాళాలు పగలగొట్టినట్టు చూసి,ఏఈఓ భావనకు సమాచారం ఇచ్చారు.ఏఈవో భవన కార్యాలయానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేయ గా... నవాబు పేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి సామాగ్రిని స్వాదీన పరుచు కుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## శ్రీవారి వరాహస్వామి ఆలయంవద్ద పూజలు



**కొడంగల్,ఆగష్టు 20ప్రభాతవార్త** కంచి కామకోటి పీఠానికి చెందిన శ్రీ చంద్రశేఖర సరస్వతి శిష్యులు శంర్ సేవా సమితి అద్వర్ యంలో మంగళవారం శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకు న్నారు. ఈ సందర్బంగా వారరు కంచి పీఠాధిపతి చం ద్రశేఖర సరస్వతి స్వాముల వారు 1983లో పర్యటించిన ప్రదేశాల్లో గురువందన,గురుపాదుక పూజ,రుద్రాభిషేకం,చతుర్వేద పారాయణము, హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.కొడంగల్ శ్రీవారి ఆలయానికి సైతం 1983లో వచ్చి 14 రోజుల పాటు చంద్రశేఖర సరస్వతి స్వామి ఉన్నారని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.అందుకుగాను ఆయన శిష్యులు మంగళవారం ఆలయాన్ని దర్శించుకొని పూజలు చేసినట్లు వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

## పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక టీం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిం చేందుకు టీం మెంబర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వెరిఫికేషన్‌పై శిక్షణ కార్యక్రమం ఏర్పా టు చేసి అవగాహన కల్పిస్తున్నటుల్ల జిల్లా ప్రతీక్ జైన్ అన్నా రు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో మున్సిపల్ కమిషనర్లు ,ఆర్ఐలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ...ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వెరిఫికేషన్ టీమ్ మెంబర్లు యాప్ ద్వారా ఏవిధంగా వెరిఫికేషన్ చేయాల నే విధానాన్ని పిపిటి ద్వారా అవగాహన కల్పించారు.వెరిఫికేష న్ మెంబర్లు రేపటి నుండి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వెరిఫికేష న్ ప్రారంభించాలని ఆదేశించారు.వెరిఫై చేసిన రిపోర్ట్‌ను యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.అనతరైజేడ్‌గా చేసి లే అవుట్స్‌లోని ప్లాట్లలో రేగులరైజేషన్ చేసేందుకు మున్సి పాలిటీ,రెవెన్యూ,ఇరిగేషన్ శాఖల సమన్వయంతో పని చేయా లన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సుధీర్,లింగ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహమ్మద్,విక్రం సింహ రెడ్డి,బలరాం నాయక్,మాధవి,ఆర్ఐలు,తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ రూపశిల్పి రాజీవ్‌గాంధీ

**షాద్‌నగర్ ఎమ్మెల్యేవీర్లపల్లి శంకర్**



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 20) :** యువతకు స్ఫూర్తి, ఆధునిక భారత కీర్తి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వ ర్యంలో ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు.అనంతరం మీడి యా సమావేశంలో మాట్లాడుతూ.. భారతదేశంలో సాంకేతిక విప్లవానికి రాజీవ్‌గాంధీ శ్రీకారం చుట్టా రని, అతి పిన్నవయస్సులోనే భారత ప్రధానిగా చరిత్రలో నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ.. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజిపెయి సభకు రాకపోతే ఆయన కోసం సమావేశం ఎదురుచూసే విధంగా ప్రతిపక్షాన్ని గౌరవించే వారని గుర్తు చేశారు. ప్రతిపక్ష నేత వా జిపెయి ఆరోగ్యం అప్పట్లో క్షీణిస్తే.. వైద్య సహాయం చేసిన ఘనత రాజీవ్‌గాంధీకి దక్కిందని అన్నారు. నేటి రాజకీయాలకు రాజీవ్‌గాంధీ ఒక స్ఫూరి అని అన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయాలను తూచా తప్ప కుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాటిస్తారని ఆశాభా వం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, పీసీసీ సభ్యులు మహ్మద్ ఆలీఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, చల్లా శ్రీకాంత్ రెడ్డి, ముబారక్ ఖాన్, ప్రవీణ్, ఇంజమూరి గోపాల్, మానపాటి ప్రదీప్ కుమార్, లింగారెడ్డి గూడ అశోక్, ఆమేర్, డాకం మనీష్, నందిగామ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**దేవరయాంజాల్, కొల్తూర్ గ్రామాల్లో..**

**శామీర్‌పేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మర ణీయమని, యువతకు స్ఫూర్తిని నిచ్చిన మహానేత అని తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మూడుచింతలపల్లి మం డల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్‌లు పే ర్కొన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహానికి, కొల్తూర్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహానికి జయంతిని పురస్కరించుకుని పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అయితే దేవరయాంజాల్‌లో, కొల్తూర్‌లో వేరు వేరుగా రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమాలు జరిగాయి. దేవరయాంజాల్‌లో జరిగిన కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపా ల్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్ర మం జరిగింది. ఈ సందర్బంగ ఆయన మాట్లాడు తూ దేశంలోనే చిన్న వయస్సులో భారతప్రధాన మంత్రిగా పనిచేసిన రాజీవ్‌గాంధీ యువతకు ప్రాధా న్యత ఇస్తూ దేశాన్ని ఆదునీకరిం చటం జరిగిం దన్నారు. రాజీవ్‌గాంధీ హాయంలోనే సాంకేతికంగ అభివృద్ధి చెందినట్లు ఆయన గుర్తు చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీతో సహా పలు సంక్షేమ పథకాలను అమలు చేశారని జైపాల్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచు తిరుపతి శంకర్‌గౌడ్, కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు వలందాస్ మురళీగౌడ్, కార్యదర్శి తిగుళ్ల మురళిగౌడ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పి.ధర్మారెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు బి.కొండల్‌రెడ్డి, పార్టీ యూత్ అధ్యక్షులు టి.జగదీశ్‌గౌడ్, కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ చిర్రబోయిన రాంచందర్‌యా దవ్, ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల దర్శన్‌గౌడ్, పలువురు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కొల్తూర్‌లో జరిగిన రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, మాజీ వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివా స్‌రెడ్డిల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. దేశంలో సాంకేతిక రంగానికి ప్రాధాన్యత ఇచ్చిన మహా నీయులు రాజీవ్‌గాంధీ అని అన్నారు. ఆయన సేవ లను పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియాడా రు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ బండి జగన్నాథం, మండల కాంగ్రెస్ నాయకులు పి.జైపాల్‌రెడ్డి, ఎన్.యాదగిరి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు



రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నర్సింలుయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, జగన్నాథం



అసంపూర్తి వంతెన వద్ద ఉద్రిక్తంగా ప్రవహిస్తున్న నది

## ప్రమాదకరంగా వంతెన రోడ్డు

**ధారూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త** మండల పరిధిలోని దోర్నాల ధారూర్ స్టేషన్ గ్రామాల మధ్య అసంపూర్తి వంతెన వద్ద తాత్కాలికంగా నిర్మించిన రోడ్డు సోమవారం రాత్రి కురిసిన వర్షానికి నది ఉద్రికంగా ప్రవహించడంతో మట్టి కొట్టుకుపోయింది. దీంత రాకపోకలను ఆపేశారు. మంగళవారం మధ్యా హ్నం నీటి ప్రవాహం తగ్గడంతో వాహనదారులు పాదచారులు నది దాటి వెళ్లా రు. నదిపై వంతెన నిర్మిస్తుండడంతో తాత్కాలిక రోడ్డు వేశారు. వర్షాలు పడిన ప్రతిసారి గ్రామానికి రాకపోకలు ఆగిపోతున్నాయని ప్రజల తెలిపారు. ధారూర్ నుంచి దోర్నాల్ అంపల్లి గురుచోట్ల పిసిఎం తండా నాగారం మైలారం మోమి న్‌కలాన్ రాజాపూర్ మోమిన్ ఖుర్ధు యాలల మండలం రాస్నం బొమ్రాస్‌పేట్ మండలం మదనపల్లి గ్రామాలకు వెళ్లాలంటే ఈ వంతెన దాటాల్సిందే. అయి తే నది ఉద్రిక్తంగా ప్రవహించడంతో రోడ్డుపై వేసిన మట్టి కొట్టుకుపోయి రోడ్డు ప్రమాదకరంగా మారింది. వంతెన వద్ద ఏమాత్రం ఆదమరిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు పరిశీలించి బాగు చేయించా లని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

## పెరటి కోళ్ల పెంపకంపై మహిళా సంఘాలకు అవగాహన సదస్సు



పెరటి కోళ్లపై అవగాహన కల్పిస్తున్న జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత

**కేశంపేట, అగస్టు 20 ప్రభాతవార్త :** మహిళలు స్వయం శక్తిగా ఎదగాలని రంగారెడ్డి జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత అన్నారు. సోమవారం కేశంపేట మండల పరిదిలోని కొండారెడ్డిపల్లిలోని ఇండిబ్రో పౌల్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్‌ని ఆమె వారి బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు కుటీర పరిశ్రమగా నాటు కోళ్ల పెంకాలను ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని ఆమె మహిళా సంఘాల సభ్యులకు సూచిం చారు. అనంతరం కేశంపేట మండల కేంద్రంలోని కుసుమ స్కీం కింద సోలార్ యూనిట్ కొరకు సబ్‌స్టేషన్లో గల రెండు ఎకరాల ప్రభుత్వ భూ మిని ఎలక్ట్రికల్ ఏఈ ఈశ్వర్‌తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ భూమిలో సోలార్‌లను ఏర్పాటు చేసే విషయాలను చర్చించారు. అనంతరం మానసిక దివ్యంగుల పునరావ కేంద్రాన్ని సందర్శించారు. ఈకార్య క్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు స్వర్ణలత నర్సిం గరావు ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి ఏపిఎం భగవంతు జిల్లాలోని అన్ని మండలాల ఏపిఎంలు మరియు ఎండి కోటయ్య మేనేజర్ రాంబా బు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అథ్లెట్ శంకర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



ఎమ్మెల్యేవీర్లపల్లి శంకర్‌ను సన్మానిస్తున్న అథ్లెట్ శంకర్

**షాద్‌నగర్ ఆగస్టు 20, ప్రభాతవార్త :** జాతీయ అథ్లెట్ క్రీడాకారుడు శంకర్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం ఎర్రబిరుసు తాండాకు చెందిన అథ్లెట్ శంకర్ ఎమ్మెల్యే శంకర్‌ను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నియోజకవర్గంలో క్రీడాస్ఫూర్తితో తీసుకుంటున్న నిర్ణయాలు తదితర అంశాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శంకర్‌ను అథ్లెట్ శంకర్ సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. షాద్‌నగర్ ప్రాంతానికి ఎన్నో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన క్రీడాకారుడు శంకర్ అని కొనియాడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అథ్లెట్ క్రీడల్లో విజయాలు సాధించి ఒక రోల్ మాడల్‌గా నిలిచారని కొనియాడారు. వెనకబడిన ప్రాంతం నుండి యువతను సిద్ధం చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడేందుకు ప్రభుత్వం అన్ని వనరులు కల్పిస్తుందని అన్నారు. గ్రామీణ, పట్టణాల్లో ఉన్న యువతీ యువకులు వ్యసనాలకు బానిసలు కావద్దని హితవు పలికారు. గతంలో అథ్లెట్ శంకర్‌కు ప్రభుత్వం ఐదు వందల గజాల స్థలాన్ని ఇస్తామని చెప్పి పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా క్రీడలకు తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం అథ్లెట్ శంకర్ మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. దోహాలో జరిగిన ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ పతకాన్ని సాధించినట్లు వివరించారు. ఏషియన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో సౌత్ కొరియాలో విజయం సాధించినట్లు తెలిపారు. అదే విధంగా బ్యాంకాక్‌లో జరిగిన ఏషియన్ గ్రాండ్ సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. అలాగే సింగపూర్‌లో జరిగిన ఏషియన్ ఆల్‌స్టార్ ఛాంపియన్ షిప్‌లో విజయం సాధించినట్లు తెలిపారు. అదే విధంగా ఏషియన్ గ్రాండ్ ఫిక్స్ వరల్డ్ జూనియర్ అథ్లెట్ ఛాంపియన్ షిప్ హైదరాబాద్‌లో జరిగిన గోల్డ్‌మెడల్ విన్నర్‌గా నిలిచినట్లు తెలిపారు. మొత్తం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 94 మెడల్స్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాజమండ్రి పట్టణంలో ఓఎన్‌జీసిలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్ర రవినాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**బోరు మోటార్ల ద్వారా నీటి సరఫరా జరిగేలా చూడాలి**

**పెద్దేముల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** మిషన్ భగిరథ నీటి సరఫరాలో కొరతగా ఉన్నందున గ్రామాలలో ఉన్న బోరు మోటర్ల ద్వారా నీటి సరఫరా జరిగేలా చూడాలని యంపిడిఓ జర్నప్ప పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళ వారం పెద్దేముల్ మండలంలోని బండపల్లి, మంబాపూర్, ఖానాపూర్ గ్రామాలను మిషన్ భగిరథ ఏఈతో కలిసి యంపిడిఓ సందర్శించారు. ఆయా గ్రామాలలో తాగు నీటి వనరులను, అంగన్‌వాడి కేంద్రాలను,పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ఈ సందర్బంగా యంపిడిఓ జర్నప్ప మాట్లా డుతూ పనిచేయని బోరు మోటార్లను రన్నింగ్ కండిషన్‌లో ఉండేలాచూడాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించా రు. ప్రజలకు అందుబాటులో ఉండివారి సమస్యల పరిష్కా రానికి కృషిచేయాలని సూచించారు. యంపిఓ రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌లో పల్లెప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న యంపిడిఓ

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించాలి : అదనపు కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ సర్వే చేయాలని బూత్ లెవల్ అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలు నుండి డిఎల్ఎంటిలు,ఏఎల్ఎంటీలకు ఏర్పాటు చేసి ట్రైనింగ్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....జనవరి 1 ,2025 ప్రామా ణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యచరణ అమలు చేయాలని తెలిపారు.ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని నవంబర్ 28 ,2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని అన్నారు.ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తీరుగుతూ ఓటరు దృవీకరణ చేపట్టాలని ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటో లను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని,జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలలో నమోదు 100శాతం వెరిఫికేషన్ మరియు పోలింగ్ స్టేషన్ మార్పు అవసరం ఉంటే



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

చేయాలని అన్నారు.అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి ఒకటి 2025 ప్రామాణికంగా 8 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాన్ని రూపొందించాలని అన్నారు.మరణించిన ఓటర్ల వివరా లను శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు.అలాగే ఫారం 6,6ఏ ,6బి గురించి వివరించారు.ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని అదేవిదంగా ఓటర్ కార్డుపై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని సూచించారు.సమావేశంలో ఆర్‌డిఓ వాసుచంద్ర,జిల్లా స్తాయి అసెంబ్లీల స్తాయి ,మాస్టర్ ట్రైనర్స్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**కొడంగల్,అగష్టు 20ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి కడ క్రింద మంజూరైన నిధులతో అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.మంగళవారం కొడంగల్‌లోని కడ కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంభందించి మంజూరైన నిధులతో చేపట్టాల్సి న పనులపై నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి నారాయణపేట్,వికారాబాద్ జిల్లాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు.మంజూరు అయిన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంత ం చేసి పనులను ప్రారంబించి పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రోడ్ల విస్తరణ,రోడ్ల బలోపేతంకు సంభందించి పంచాయతీరాజ్,ఆర్అండ్‌బీ శాఖల ఇంజనీర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.వివిధ కాలేజీల నిర్మాణం నిమిత్తం భూ సేకరణ చేపట్టాలని,భూసేకరణ విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు.కొడంగల్‌లో ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు ప్రతిపాదనలు సమర్పించాలని సంభందిత అధికారులకు కలెక్టర్ సూచించారు.మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నీటి టా ్యంకుల నిర్మాణాలకు,పైపులైన్ పనుల నిమ్తిం అవసరమైన నిధుల నిమిత్తం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు.కడ కింద



సమీక్షా సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాంల నిరా ్మణ పనులపై,అటవీశాఖ భూముల్లో జరుగుతున్న పనులపై కలెక్టర్ సంభందిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రోడ్లలో ఎక్కడ కూడా గుంతలు ఉండరాదని,ప్యాచ్ వర్క్ పనులు చేపట్టాలని,ప్రతివారం నిర్వహించే సమీక్షల్లో ప్రోగ్రెస్ ఉండాలని,కొడంగల్ నియోజకవర్గానికి సంభందించిన మన ఊరు-మన బడి కింద చేపట్టిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.సమీక్షా సమావేశంలో ఆర్అండ్‌బి,పంచాయతీరాజ్, విద్యాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని రైతులకు మాఫీ చేయాలి

**వ్యవసాయ కార్మిక సపంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప**

**కొడంగల్,అగష్టు 20ప్రభాతవార్త** రైతు రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని,ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ ప్రారంబించాలని వ్యవసా య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గయ్య,సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షులు బుస్స చం ద్రయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం విలేకరు లతో మాట్లాడుతు కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులందరికి రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,కానీ ఇచి ్చన హామీ ప్రకారం అమలు చేయకుండా మూడు దఫాలుగా రుణమాఫీ ప్రకటించిన ఇప్పటివరకు అనేకమంది రైతులు రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ,వ్యవసాయాధికారుల చుట్టూ తిరిగి అలసిపోవడం జరిగిందన్నారు.ఇప్పటికీ లక్షలోపు రుణమాఫీ కానీ రైతులు 2లక్షల లోపు రుణమాఫీ కానీ రైతులు అనేక మంది ఉన్నా ని,ఇలాంటి రైతులకు భరోసా కల్పిం చేవిధంగా చర్యలు చెపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రజాపాలన పేరుతో జనవరి 5న ఒక్కరోజు మాత్రమే ప్రతి గ్రామంలో ధరఖాస్తులు తీసుకోవడం జరిగిందని,కానీ బతుకుదెరువు కోసం ముం బాయి, పూణే తదితర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారికి ధరఖాస్తులు స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు కే.చంద్రప్ప, కే.దస్తప్ప, మోహన్, లక్ష్మణ్, చందు, బాలరాజ్ తదతరులున్నారు.



మాట్లాడుతున్న నాయకులు

## దొంగలు బాబోయ్ దొంగలు..!

**షాద్‌నగర్‌లో దొంగల స్వైరవిహారం..**

**ఒకేరాత్రి వ్యాపారసముదాయాల్లో వరుస దొంగతనాలు**



మొబైల్ షాపు ముందు వాహనం ఆపి దొంగతనం చేస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 20) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో గత రాత్రి దొంగలు స్వైరవిహారం చేశారు. పట్టణ నడిబొడ్డులో సైతం దొంగతనానికి పాల్పడి పోలీసులకు సవాల్ విసిరారు. మొత్తం ఐదు చోట్లల్లో వరుస దొంగతనాలకు పాల్పడి జనాల్లో భయం పుట్టించారు. వివరా ల్లోకి వెళితే.. మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని నలుగురు దొంగలు మహేంద్ర 500 వాహనం ఏపీ 09 సీఎల్ 6892లో వచ్చి షాద్‌నగర్ పట్టణ చౌరస్తాలో ఉన్న జీఆర్ మొబైల్స్ షటర్‌ను గడ్డపారలతో పెకిలించి లోపలికి ప్రవేశించారు. క్యాష్ కౌంటర్‌లో ఉన్న లక్షా 60వేల రూపా యలను చోరీ చేశారు. ఈ తతంగమంతా సీసీ పుటేజీలో రికార్డైయ్యింది. అదే విధంగా పట్టణంలోని నేషనల్ మార్ట్, కేకే ఎలక్ట్రానిక్స్ ఒల్టాస్ షాప్, పరిగి రోడ్‌లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ హోల్‌సేల్ కూల్ డ్రింగ్ షాపులో చోరీలు జరిపారు. అన్నీ దుకాణాల షటర్లను గడ్డపారలతో పెకిలించిన ఆనవా ళ్ళు కనిపించాయి. మరోచోట షాపులో ఒక సిగరేట్ కాటన్‌ను దొంగలు తస్కరించారు. మంగళవారం తెల్లవారుజామున దొంగలు స్వైరవిహారం చేస్తూ.. చోరీలకు పాల్పడడంతో ఈ విషయం తెలుసుకున్న ప్రజలు హడలె త్తారు. సంఘటన స్థలానికి మంగళవారం ఉదయం పోలీసులు చేరుకున్నారు. అదే విధంగా క్లూజ్‌టీం, క్రైం విభాగం పోలీసులు చేరుకొని దొంగతనం జరిగిన షాపులను పరిశీలించి వేలిము ద్రలు తదితర ఆధారాల ను సేకరించారు. నడిచౌరస్తాలోని జీఆర్ మొబైల్స్ షాపులో బహి రంగంగా మెయిన్ రోడ్‌పై షటర్ పెకిలించి దొంగలు చోరీలకు పా ల్పడడం పట్టణంలో చర్చని యాంశమైంది. ముఖ్యంగా పో లీస్ స్టేషన్‌కు కూతపెట్టు దూ రంలో చౌరస్తా ఉండడం గమనా ర్హం. రాత్రి పోలీసుల గస్తీ, పెట్రోలింగ్ వాహ నాలు ఏమైనాయని ప్రజలు, వ్యాపారస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ సంఘటనపై పట్టణ సీఐ విజయ్ కుమార్‌ను వివరణ కోరగా.. ఆయన మాట్లాడుతూ.. మూడు షాపుల్లో చోరీలు జరిగినట్లు తమకు ఫిర్యాదులు అందాయని, మిగతా షాపుల నుండి ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపా రు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



చోరీ జరిగిన షాప్‌ను పరిశీలిస్తున్న పోలీసులు



సిఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

**-సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**

**అత్తాపూర్ ఆగస్టు 20,ప్రభాతవార్త :** నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ....నియోజకవర్గంలో గల 5 డివిజన్‌లు,ఒక కార్పొరేషన్ 3 మున్సిపాలిటీలు,ఒక మండలం ఉన్నాయని వారికి వివరించారు.శంషాబాద్ మండలంకు అధిక నిదులు కేటాయించాలని శంషాబాద్ మండలంలో 111 జీవో కారణంగా నిధుల లేమితో అభివృద్ధి కుంటుపడిదని ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆదేవిధంగా గండిపేట్ మండలంలో జూనియర్ కాలేజీ లేని కారణంగా విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు వెళ్లి ఫీజులు కట్టలేకపోతున్నారని గండిపేట మండలానికి ఒక జూనియర్ కాలేజ్ మంజూరు చేయాలని కోరారు.

### గణేష్ ఉత్సవ కార్యవర్గ సభ్యులు ఎన్నిక..

**నిజాంపేట్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ కార్యవర్గ సమావేశంలో కార్యవర్గ సభ్యులను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉత్స కమిటీ అధ్యక్షులుగా గోవిందరావు, ఉపాధ్యక్షులుగా మహేష్, దేవేందర్, వెంకట్రావు, ప్రధాన కార్యదర్శిగా రాముయాదవ్, కోశాధికారులుగా పితాని శ్రీనివాసరావు, మల్లికార్జున్, ప్రచార కమిటీ కార్యదర్శిగా కోట కృష్ణారావు, సలహాదారులుగా భవ్య సత్యనారాయణ, మారుతి కుమార్, రమేష్, దాలినాయుడు, గురవయ్య, గణేష్, అశోక్, హరి, లక్ష్మణ్, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, ఉదయ భాస్కర్‌లు ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా సునీల్‌రెడ్డి, మారుతి సాగర్, లింగస్వామి, వెంకట్, జగదీష్ గుప్తా, సుధాకర్‌రెడ్డి, మణెమ్మ, జితయ్య, శ్వేత, పెంటయ్య, సతీష్, కృష్ణ, ప్రశాంత్‌రెడ్డి, ఏబీఎన్ శీను, రవి, రాజ్ కిరణ్‌లను ఎన్నుకోవడం జరిగింది.

### బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వృక్ష రక్షాబంధన్

**బేగంపేట ఆగస్టు 20, ప్రభాతవార్త :** బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం వృక్ష రాఖీబంధన్ వేడుకలు నిర్వహించారు. వృక్షశాస్త్ర విభాగం మరియూ ఇకో క్లబ్ ఆధ్వర్యంలో విధ్యార్థినులు పర్యావరణ అనుకూలమైన రాఖీలను స్వయంగా తయారు చేసి వాటిని వృక్షాలకు కట్టారు. ఈ సందర్భంగా వృక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు వృక్షాలను కాపాడి పర్యావరణ రక్షణకు తోడ్పడతామంటూ సామూహికంగా ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. వసుధ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. టి. అన్నిషరస్, ఇకోక్లబ్ కన్వీనర్ డా. కె. ఉషారాణి, సభ్యులు స్నేహి, డా. వెంకటేశ్వర్లు, ప్రవీణ, ఇకోక్లబ్ వలంటీర్లు పాల్గొన్నారు.

### ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్



సమస్యను తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, ఆగస్టు 20 ప్రభాతవార్త:** ఉదయం కురిసిన భారీ వర్షానికి నాచారం డివిజన్‌లోని ఇందిరానగర్ బస్తీలోని వర్షపు నీరు నిలిచిపోయాయి. దీంతో విషయం తెలుసుకున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్‌శేఖర్ జీహెచ్ఎంసీ, జలమండలి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరింపజేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ రెండున్నర కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ట్రంక్‌లైన్‌ను క్లీన్ చేయకపోవడంతో మంపుసమస్య తలెత్తుతుందన్నారు. అధికారులు స్పందించి వెంటనే డీసెల్టింగ్ పనులను చేయించాలని కోరారు. డివిజన్‌లో గతంలో కాకుండా వర్షపు నీరు ఎప్పటికప్పుడు డ్రైనేజీ పైపుల్లోకి వెళ్లేవిదంగా పనులు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి చంద్రశేఖర్, వర్క్‌ఇన్‌సెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

### కోల్‌కతా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఎపిపిఐ అధ్యక్షులు డాక్టర్ సతీష్ కత్తుల**

**హైదరాబాద్, ఆగస్టు 20,ప్రభాతవార్త:** కోల్‌కతాలో మెడికల్ కాలేజీ విద్యార్థినిపై హత్యాచారానికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా ఆరిజన్ (ఏపిపిఐ) ప్రెసిడెంట్ డాక్టర్ సతీష్ కత్తుల మంగళవారం ఒప్రకటనలో డిమాండ్ చేశారు. ఈఘటన యావత్‌దేశాన్ని కలచివేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవరించాలని, కేసు దర్యాప్తు వేగవంతంచేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆసుపత్రుల్లో డాక్టర్లకు తగినంత భద్రతా చర్యలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈసందర్భంగా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సతీష్ ఆకాంక్షించారు.

### కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసే వారికి తప్పక గుర్తింపు : ఎమ్మెల్యే ముఠా గోపాల్

**చిక్కడపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:** కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి గాంధీనగర్ డివిజన్‌లో 20 సంవత్సరాలకుపైగా కృషి చేస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్న డివిజన్ పూర్వ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ముఠాగోపాల్ తమ్ముడు ముఠానరేశ్‌కు అభినందన సత్కార కార్యక్రమం మంగళవారం జరిగింది. తాను రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో తనకు వెన్నంటి ఉంటూ పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తిముఠానరేశ్ అని ప్రశంసించారు. పార్టీకిపూర్వ వైభవం రావడం ఖాయమని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ విషయంలోవివిధ రకాలుగా వస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు.

### వరద ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్

**మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే, మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదన్ బంజారా కాలనీ, దుర్గానగర్,ఎన్‌టిఆర్ నగర్,శీలం కాలనీ ప్రాంతాలలో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు.వర్షం కారణంగా దెబ్బతిన్న రహదారులు,వర్షం నీరు చేరిన ప్రాంతాలను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళ లోకి చేరిన వర్షం నీటిని బోర్‌లతో బయటకు మళ్లించటం జరిగిందని తెలిపారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, భాను,బిజెపి నాయకులు బుచ్చిరెడ్డి,మల్లేష్, బబ్లూ,చందు నాయక్,శేఖర్ రాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.



వరద ప్రాంతాలను సందర్శిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

# దోమల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**ప్రభుత్వ ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు అమర్‌సింగ్‌నాయక్**

**బేగంపేట ఆగస్టు 20,ప్రభాతవార్త :** దోమల నివారణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు డా.అమర్ సింగ్ నాయక్ అన్నారు.ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేట లోని సర్ రోనాల్డ్ రోస్ భవనంలో మంగళవారం ,ఎఫైట్ ఎగనెస్ట్ ఫర్ ఈక్విటబుల్ డిసీజెస్,అనే అంశంపై జాతీయ సదస్సు ను నిర్వహించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డా.అమర్ సింగ్ నాయక్ మాట్లాడుతూ చిన్న దోమల వల్ల కలిగే దుష్పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం వల్లే దోమల వృద్ధి చెందుతున్నాయని,ఆందోళణ వ్యక్తం చేసారు.దోమల ద్వారా వచ్చే వ్యాధులన్నీ నివారించబడేవేనని,అయితే దోమల నిర్మూలన పట్ల సరైన అవగాహన అవసరం అన్నారు.ప్రాణాంతకమైన మలేరియా నిర్మూలన దిశగా సర్ రోనాల్డ్ రాస్ చేసిన పరిశోధనలను ఈ సందర్భంగా గుర్తు చేసారు.ముఖ్య ఎంటమాలజీ డా,రాంబాబు మాట్లాడుతదోమల వృద్ధి జరిగే తీరును తెల్సుకోవడం ద్వారా వాటిని అరికట్టే వీలుంటుదన్నారు.దోమలు ఎక్కడ ఎలా పుడతాయో తెల్సుకోవడం,దోమల బారిన పడకుండా రక్షణ చర్యలు చేపట్టడం తదితర అంశాలు ప్రతి ఒక్కరికి తెల్సి ఉండాలన్నారు.సదస్సు కో కన్వీనర్ సీనియర్ ప్రొఫెసర్ రెడ్యానాయక్,ప్రొఫెసర్ డి.కరుణసాగర్,ఓయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు ప్రొఫెసర్ ఎం.మాధవి రాసిన ఆర్థ్రోపోడ్ బోర్న్ అనే 3వ పుస్తకాన్ని అతిదులు అవిష్కరించారు.అనంతరం ఓయూ ప్రతి నిధులు సర్ రోనాల్డ్ రాస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



అర్హులైన లబ్ధిదారులకు వీల్‌చైర్ ఇతర వస్తూవులను అందించిన దృశ్యం

## సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

**చిక్కడపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ స్త్రీసేవా సమితి, కోవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం మంగళవారం అశోక్‌నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన సముదాయంలో జరిగింది. కోవా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మజ్హర్ హుస్సేన్, సమితి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శోభాపేరిందేవి, డాక్టర్ డి.హేమలత, సంయుక్త కార్యదర్శి నీలం సంధ్య, సద్యశ్రీ, పద్మ, సలహాదారు శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తీవ్ర కండరాల క్షీణత వ్యాధి బాధితుల సంఘం ప్రతినిధి యాదగిరి, అధ్యక్షుడు కత్తులబాలు సహకారంతో వ్యాధి బాధితులకు సహాయం అందించారు. సీనియర్స్ సర్వింగ్ సీనియర్స్ అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి సౌజన్యంతో లబ్దిదారుడు ఖజాకు వీల్‌చైర్, రమేశ్ యాదవ్ (విజయవాడ)కు ఆయుష ఉన్నత ఉద్యోగి జానకీ సహకారంతో రూ.5వేలు నగదును అందించారు. అదే విధంగా శంకర్‌రావు వెన్నెముక బాధితుడు మధుసూదన్‌కు రూ.1500, రమేశ్‌యాదవ్ మాతృమూర్తి పద్మకు చీరను అందించారు. పవిత్ర శ్రావనహాసాన్ని పురస్కరించకుని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తులసిమొక్కలను అందించారు.

## వివేకానందనగర్ కాలనీ సంక్షేమ సంఘం

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 20, ప్రభాతవార్త :** సంక్షేమ సంఘాల కమిటి ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు వారధిగా గెలవాలని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం అల్లాపూర్ డివిజన్ పరిధి లోని శ్రీవివేకానందనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా బొల్లు శ్రీనువాసరావు, కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, డివిజన్ కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే శాలువతో కమిటి అధ్యక్షులుని సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు.కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో మానిఫెస్టోలో ప్రథమంగా చెప్పిన కమ్యూనిటీ హాల్ కాలనీ ప్రజల శుభకార్యాలు చేసుకోవడం కోసం భవిష్యత్తులో ప్రజలకు అవసరాలకు వాడుకునే విధంగా కమ్యూనిటీ హాల్‌ను అందజేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న యూసుఫ్‌నగర్ హిందు స్మశానవాటికను త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బొల్లు శ్రీనువాసరావు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, తుంగం శ్రీనువాసరావు, రోనంకి జగన్నాధం, గుత్తికొండ రామకృష్ణ, కాయితీ యాదవరెడ్డి, దేవరింటి మస్తాన్‌రెడ్డి, పులిగోళ్ళ శ్రీనువాసయాదవ్, బంగారు ప్రసన్న, ప్రసన్నాంజనేయులు, సూరిబాబు, రోషయ్య, కార్యవర్గ సభ్యులు తదిరతులు పాల్గొన్నారు.

## రాజీవ్ క్రీడోత్సవాల్లో సత్యసాయి విద్యార్థినికి బహుమతి




విద్యార్థినికి చెక్ అందజేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, వి.హెచ్ తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా మాజీ ఎంపి వి.హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్‌గాంధీ క్రీడోత్సవాల్లో రామంతాపూర్‌కు చెందిన సత్యసాయి విద్యానికేతన్ విద్యార్థినికి సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రూ.12వేల చెక్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గడ్డం వెంకటసాయి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేష్, శివారెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన క్రీడోత్సవాలలో తమ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని మనస్విని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు, క్రీడలలో కూడా తగు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మేయర్ విజయలక్ష్మి, సలహ నిర్వహకులు శంభుల శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు

**జోనల్ కమిషనర్ హేమంత్**

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్‌లో దోమల నివారణపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఉప్పల్ చౌరస్తాలో దోమల నివారణకు అవగాహన కల్పించేదుకు డిసి అంజనేయులు, ఎంటమాలజీ ఎఇ నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎయిర్ బెలూన్‌ను ఆయన అవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మాట్లాడుతూ దోమల నివారణ కోసం ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తాచెదారం లేకుండా చూడాలని, పాడైన వస్తువులు తొలగించాలని, మురుగునీరు నిల్వ ఉంచకుండా చూడాలని కోరారు. ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా దోమల వల్ల వ్యాపించే రోగాలు అరికట్టవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఎఇ నరేష్‌రెడ్డి, పలువురు ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.




దోమల నివారణ ర్యాలీలో పాల్గొన్న జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్ పాటిల్, డిసి అంజనేయులు తదితరులు

## వర్షాల వల్ల ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి : జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి

**హైదరాబాద్, ఆగస్టు 20,ప్రభాతవార్త:** రహదారులపై నీరు నిలవడం వల్ల ప్రమాదాలు జరగకుండా క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి కాటా అధికారులను ఆదేశించారు. ఈమేరకు మంగళవారం ఉదయం అడిషనల్, జోనల్ కమిషనర్లతో ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మంగళవారం ఉదయం కురిసిన బారీవర్షాలకు నీరు నిలిచిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలన్నారు. వర్షపునీరు నిల్వకుండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రధాన రహదారిపై ప్రాజెక్ట్ సైట్ వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులపై మరమ్మత్తులు చేస్తున్న స్థలం వద్ద ప్రమాదం సంభవించకుండా భద్రతా చర్యల్లో భాగంగా బ్యారికేడ్లు ,హెచ్చరిక బోర్డులతో పాటు రాత్రి సమయంలో లైటింగ్ ఏరానపటు చేయాలని అధికారులను ఆదేశించారు. బహుళ అంతస్తుల నిర్మాణాలు, నాలాలు, నీటి వనరుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైనా సహాయం కావాలంటే జిహెచ్ఎంసి హెడ్‌ఆఫీసు లోని హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చునని కమిషనర్ పేర్కొన్నారు.

## ప్రపంచ ఆర్యవైశ్య మహాసభకు ఏర్పాట్లు

**-చైర్మన్ కౌటికె విఠల్**

**చిక్కడపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:** ప్రపంచ ఆర్యవైశ్యమహాసభ గ్లోబల్ కన్వెన్షన్ మీడియా కమిటీ చైర్మన్ కౌటికె విఠల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ఆర్యవైశ్యమహాసభకు 20 రాష్ట్రాలలో విభాగాలున్నాయని, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయని. ప్రపంచవ్యాప్తంగా 55దేశాలలో విభాగాలు పనిచేస్తున్నాయని వివరించారు. మహాసభ తరఫున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబిలో సెప్టెంబరు 15న భారీఎత్తున ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు వివరించారు. తనను నియమించినందుకు మహాసభ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ, చైర్మన్ టిజి.వెంకటేశ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు ఎంతో నమ్మకాన్ని నిలిపి గ్లోబల్ కన్వెన్షన్-2024 మీడియా కమిటీ చైర్మన్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. కాగా ప్రస్తుతం కౌటికె విఠల్ చీఫ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ సలహాదారుగా ఉన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో భారీ వర్షానికి కాలనీలు జలమయం..!

**ఇళ్లలోకి చేరిన వర్షం నీరు : అధికారుల చర్యలు**



శేషసాయినగర్ కాలనీలో భారీ వర్షానికి రోడ్లపై వర్షం నీరు దృశ్యం

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** నగరంలో మంగళవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలో జలమయం అయ్యాయి. ఉప్పల్ మల్లికార్జుననగర్, శేషసాయినగర్, కల్యాణపురి, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో రోడ్లున్ని జలమయం అయ్యాయి. ఉదయం ఒక్కసారిగా కురిసిన వర్షానికి రామంతాపూర్ కెసిఆర్‌నగర్ ప్రధాన రహదారిలో రోడ్లపై వర్షం నీరు నిలిచిపోయింది. దీంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. సర్కిల్ పరిధిలోని పలు కాలనీలో అధికారులు సకాలంలో నాలాలు పూడికతీయకపోవడంతో నాలాలు పొంగి వర్షం నీరు రోడ్లపైకి చేరింది. ఉప్పల్ మల్లికార్జుననగర్ కాలనీలో నాచారం నుంచి వస్తున్న నాలా పలు చోట్ల ఆక్రమణలకు గురైంది. దీంతోపాటు నాలాలు కూడా పూడిక తీయకపోవడంతో మంగళవారం ఉదయం కురిసిన వర్షానికి నీరు పొంగి రోడ్లపైకి చేరింది. డిసి అంజనేయులు, మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్ ఆధ్వర్యంలో పలు కాలనీలలో పలు బృందాలు పర్యటించి వర్షం నీరు తొలగించే పనులు చేపట్టారు. రామంతాపూర్ చిన్న చెరువులోకి వర్షానికి నీరు భారీగా చేరి కిందకు ప్రవహిస్తోంది. చెరువు తూము గుండా నీటిని బయటకు వదిలివేస్తున్నారు. రామంతాపూర్ పెద్ద చెరువులోకి కూడా వర్షానికి నీరు వచ్చి చేరింది. చిలుకానగర్ గుట్ట పరిసర ప్రాంతాల్లో వర్షానికి రోడ్లని కొట్టుకుని పోయాయి. అధికారులు పలు ప్రాంతాల్లో పర్యటించి గుంతల రోడ్లలో మట్టి పోయించారు.

## ఉప్పల్ హనుమాన్ కాలనీలో ఎల్లమ్మ కల్యాణోత్సవం

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ హనుమాన్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నేత కోమటిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కాలనీలో ప్రజలకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గంటా రవీందర్‌రెడ్డి, నవీన్‌గౌడ్, పార్టీ నేతలు సల్ల ప్రభాకర్‌రెడ్డి, గొరిగె మహేష్, ప్రశాంత్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వాటర్‌మన్ కుటుంబానికి ఆర్థిక సాయం

**సరూర్‌నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** అనారోగ్యంతో మృతి చెందిన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాటర్‌మన్ మల్లయ్య కుటుంబానికి స్థానిక బాలాజీనగర్ కాలనీవాసులు అండగా నిలిచి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కాలనీకి మంచి నీటి సరఫరా చేస్తూ స్థానికుల అభిమానం పొందిన మల్లయ్య మృతి చెందడంతో స్పందించిన కాలనీవాసులు చందాలు వేసుకొని జమ చేసిన రూ.20 వేలను కాలనీ అధ్యక్షుడు మధుసూదన్‌రావు చేతుల మీదుగా మల్లయ్య కుమారునికి అందజేశారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనాధలకు అన్నదానం

**సరూర్‌నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** హైదరాబాద్ శివార్లలోని నాదర్‌గుల్‌లోనున్న మాతృదేవోభవ అనాధాశ్రమంలో మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని అనాధల మధ్య ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పార్టీ నాయకులతో కలిసి అనాధల మధ్య కేకు కట్ చేశారు. అనంతరం ఆయన అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, మర్రి హన్మంత్‌రెడ్డి, కందాడి శ్రీరాంరెడ్డి, బంగారు బాబు, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, పుట్టగళ్ళ జగన్, పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ, అమృతానాయుడు, గుడ్ల శ్రీనివాస్, గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, సుభాన్ యాదవ్, పలువురు పాల్గొన్నారు.



రాజీవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ దంపతులు

## రాజీవ్‌గాంధీకి ఘన నివాళులు

**తార్నాక, ఆగస్టు 20 ప్రభాతవార్త:** దేశప్రగతికి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ కృషి చేశారని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం డిప్యూటీ మేయర్ కార్యాలయంలో రాజీవ్ చిత్రపటానికి వారు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ టెక్నాలజీని రాజీవ్ విస్తృతం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బోరబండలో...**



రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 20, ప్రభాతవార్త :** దేశ ప్రధానిగా రాజీవ్‌గాంధీ ఎనలేని సేవలు చేశారని గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్ అన్నారు.మంగళవారం బోరబండ బస్టాండు వద్ద భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా బోరబండ బస్టాండు వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వినాయకరావునగర్ బస్తీ యూత్ అధ్యక్షులు లకన్ నాయక్, శంకర్, దేవేందర్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, రామకృష్ణ, టిల్లు, భాగ్య, మహేశ్వరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**పేటబషీరాబాద్‌లో...**

**పేట్‌బషీరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** దివంగత భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం గాంధీ భవన్‌లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు అహుజా జేమ్స్, బి.రంగయ్య పాల్గొని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**చార్మినార్ ప్రాంతంలో...**



రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్ ఆధ్వర్యంలో మంగళవారం చార్మినార్ వద్ద దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.సమితి చైర్మన్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి.నిరంజన్ కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగురు వేశారు.నిరంజన్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి.నిరంజన్ మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వల్లనే భారత దేశంలో టెక్నాలజీ విప్లవం వచ్చిందని, యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కుతో పాటు ఎన్నో సంస్కరణాలను రాజీవ్ గాంధీ తీసుకు వచ్చారని కొనియాడారు.చార్మినార్ వద్ద ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి,కన్నయ్య లాల్,బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాహుల్ కాంగ్రెస్ నాయకులు ముజీబుల్లా షరీఫ్,వాదూద్,జి.దినేష్,ఓం.ప్రకాష్ శర్మ,సయ్యద్ షా ముజాహిద్ హుస్సేనీ,మూసా కాశిం,శ్యామ్ రావ్ ముదిరాజ్,అబేద్ అలీ,కృష్ణ కుమార్,జుబేర్ ,బారితో పాటు పలువురు పాల్గొన్నారు.

**ఉప్పల్‌లో...**



రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా మంగళవారం రామంతాపూర్‌లో పలువురు పార్టీ నేతలు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిపిసిసి ప్రతినిధి ఎం.డి.తౌఫిక్, సీనియర్ నేతలు కంది ఆగిరెడ్డి, తవిడబోయిన గిరిబాబు, సి.రఘుపతిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్, మురళీగౌడ్, ఉపేందర్‌రెడ్డి, బజారు జగన్‌గౌడ్, గణేష్‌నాయక్, పి.నాగరాజు, బొట్టు రాజేష్, లుకాస్, జిల్లా యూత్ అధ్యక్షుడు కంది శ్రవణ్‌రెడ్డి, అకారపు అరుణ్, లింగంపల్లి రామకృష్ణ పలువురు డివిజన్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు స్వర్గీయ రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని, దేశంలో పలు సంస్కరణలు చేపట్టి రాజీవ్‌గాంధీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని వారు కొనియాడారు. రాజీవ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా సాయిబాబా విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన

**ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** హబ్సిగూడ రవీంద్రనగర్‌లోని శ్రీ సంతోషి మాత, సాయిబాబా ఆలయంలో వెండి ఊయలలో నిద్రిస్తున్న సాయిబాబా విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయకమిటి చైర్మన్ ఎం.ఎల్.కాంతారెడ్డి, సలహాదారుడు డా.వర్రె వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ డా.యం.రాజ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులు ఐ.సునీల్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. నగరంలో ఎక్కడా లేని విధంగా హబ్సిగూడలో నిద్రిస్తున్న సాయిబాబా విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటి నేతలు తెలిపారు. 1994లో స్థాపించిన సాయిబాబా ఆలయంలో శ్రీ సంతోషిమాత, సాయిబాబు ఆలయం కొలువుదీరిందని, కింద భాగంలో ఆలయంలో శివుడు,నందీశ్వరుడు, అభయాంజనేయస్వామి, సుబ్రహ్మణ్యం స్వామి, దశావతారాలు, వినాయకుడు ఉన్నాడని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సాయిబాబా విగ్రహం పక్కనే వెండి ఊయలలో పడుకున్న సాయిబాబా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, రూ.15లక్షల వ్యయంతో సుమారు 900 కిలోల పాల రాయి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సోమవారం ఆలయంలో హోమం, అన్నదానం నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగి ఈ వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు.

# గురుబ్రహ్మనగర్ వాసులను బెదిరించిన దానం

## గురుబ్రహ్మనగర్ వాసులు ఆగ్రహం

**పంజగుట్ట, ఆగస్టు 20 (ప్రభాతవార్త):** ఎమ్మెల్యే దానం నాగేందర్ బడా బబాబుల పక్షమా లేక బడుగుల పక్షమా అంటూ గురుబ్రహ్మనగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు తరాలుగా ఇక్కడ నివశిస్తున్న తమను బలవంతంగా పంపించే కుట్రలను ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. గురుబ్రహ్మనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటస్వామి, గురుబ్రహ్మనగర్ వాసులు కృష్ణవేణి, కుక్కల లక్ష్మీ నరసమ్మ తదితరులు మంగళవారం విలకరులతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని గురుబ్రహ్మనగర్‌కు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వలస కూలీలు దాదాపు నలభై ఏళ్ళ క్రితం వలస వచ్చి తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. 2009లో అప్పటి ప్రభుత్వం పేదలకు ఇళ్ళస్థలాలు కేటాయిస్తూ పట్టాలు సైతం జారీ చేసిందని వారు తెలిపారు. తమకు ఇందిరమ్మ ఇలుల్ల నిర్మిస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ మాట్లాడుతూ అత్యధిక కాలం ఎమ్మెల్యేగా పని చేశానని చెబుతున్న దానం ఆయన నియోజక వర్గంలో పేదలకు ఇళ్ళు కట్టించలేకపోయారని మండిపడ్డారు. దానం స్వార్ధ ప్రయోజనాల కోసం పేద ప్రజల ఉసురు తీసుకుంటున్నారని విమర్శించారు. ఇటీవల తమ కాలనీలో పరనయటించిన దానం త్వరలో మీ ఇళ్ళు కూల్చేస్తారు..నా దగ్గరికి వచ్చినా ప్రయోజనం ఉండదంటూ భయపెడుతున్నారని వారు వాపోయారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రేవంత్‌రెడ్డి తమకు న్యాయం చేయాలని, బలవంతంగా తరలించే ప్రయత్నం చేస్తే ఆత్మహత్యలకైనా వెనకాడబోమని వారు హెచ్చరించారు.

## భారీ వర్షానికి కూలిన ఎల్‌బి స్టేడియం ప్రహరీ గోడ

**సైఫాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** మంగళ వారం తెల్లవారు ఝామున కురిసిన భారీ వర్షానికి బషీర్‌బాగ్, ఎల్‌బి స్టేడియం, లిబర్టీ, హైదర్‌గూడ, హిమాయత్‌నగర్ ప్రాంతాలలో రోడ్లన్ని జలమయ మయ్యాయి. తీవ్రమైన గాలులు, మెరుపులుతో భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా ఎల్‌బి స్టేడియం ప్రహరీగోడ కూలిపోయింది. బషీర్‌బాగ్‌లోని నగర నేర పరిశోధన విభాగం(సిసిఎస్) పాత కార్యాలయా నికి అనుకొని ఉన్న స్కెటింగ్ కోర్టు ప్రహరీగోడ ఒక్క సారిగా కూలిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. గోడకు అనుకుని ఉన్న భారీ వృక్షం గోడతోసహ ఒరిగి అక్కడే ఉన్న పోలీస్ వాహనాలపైన పడింది. దీంతో ఒక పోలీస్‌వాహనం అద్దాలు పూర్తిగా ధ్వంసమైనాయి. మరో మూడువాహనాలు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కొత్త సేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న జిహెచ్ఎంసి డిజాస్టర్ మేనేస్మఎంట్ టీమ్ ఆ వృక్షాన్ని, గోడ శిధిలాలను తొలగించాయి. అనంతరం యధావిధిగా వాహనాల



రాకపోకలు జరిగాయి. ఇదిలా ఉండగా అనేక బస్తీలలో వర్షపు నీరు ప్రవహించడంతో స్థానిక ప్రజలు ఆనేక ఇబ్బందులకు గురైనారు. రోడ్లన్ని నీటితో నిండిపోవడంతో వాహనం దారులు, పాదచారులు పలు అవస్థల పాలైనారు.



## నిండు కుండలా 'హుస్సేన్‌సాగర్'

**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** భారీ వర్షాల కారణంగా హుస్సేన్ సాగర్‌లో నీటి మట్టం పెరిగింది. ఎఫ్టీఎల్ లెవల్ 513.41 మీటర్లు కాగా, ప్రస్తుతంవరకు 513.60 మీటర్లకు వాటర్ లెవల్ చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానకు హుస్సేన్‌సాగర్ జలాశయం నిండు కుండలా తలపిస్తుంది. వరద ఉధృతి పెరగడంతో అధికారులు పైనుంచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నీటి విడుదల సందర్భంగా దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. మరోవైపు హుస్సేన్‌సాగర్ ఎఫ్టీఎల్ లెవల్‌ను నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి పరిశీలించారు. వరద ఉధృతి పెరగడంతో హుస్సేన్ సాగర్ నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. దిగువ ప్రాంతాల్లోనూ ప్రజలను అధికారులను అప్రమత్తం చేస్తున్నామని వివరించారు. ఎక్కడా ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ఎమర్జెన్సీ టీంలను అలెర్ట్‌గా ఉంచామని వెల్లడించారు. రామ్‌నగర్‌లో జరిగిన సంఘటనపై సిఎం దృష్టికి తీసుకెళ్ళి వారి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఇంకెక్కడా అలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని క్లారిటీ ఇచ్చారు.

## 'మెట్రో'లో కిక్కిరిసిన జనం



**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** నగరంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మెట్రోకి ఒక్కసారిగా రద్దీ పెరిగిపోయింది. దీంతో మెట్రోలో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ప్రయాణికులు పక్కకు కదలలేని స్థితిలో ప్రయాణం చేశారు. రద్దీ కారణంగా ఎక్కేటప్పుడు..దిగేటప్పుడు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. మహిళా కోచ్‌లో ఒకరితో ఒకరు మహిళా ప్రయాణికులు గొడవకు దిగారు. రోజు వారీ ప్రయాణికుల కంటే మూడు నాలుగు రెట్లు ఎక్కువ మంది మెట్రోలో ప్రయాణం చేయడంతో నగరంలోని అన్ని మెట్రో స్టేషన్లలో ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. టికెట్ కోసం క్యూ లైన్లలో బారులు తీరారు. సాధారణంగా హైదరాబాద్ మెట్రో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. ఇక ఇలా భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో రోడ్డుపై ప్రయాణించడం నరకాన్ని తలపిస్తుంది. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవడం కంటే మెట్రో రైలులో వెళ్లడమే మేలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇది మంచి నిర్ణయమే కానీ మెట్రో రైళ్లు సరిపోని పరిస్థితి నెలకొంది. సాధారణంగా హైదరాబాద్ మెటో రైళ్లు ప్రతి 5 నిమిషాలకు వస్తాయి. రద్దీ పెరిగినప్పుడు 2 రైళ్ల తర్వాత, 3వ రైలును 3 నిమిషాల్లో విడుదల చేస్తారు. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో రానురాను మెట్రో ప్రయాణం బాగా పెరిగింది. దీంతో రైళ్లు ముందుగానే వస్తున్నా సరిపోవడం లేదు. ఒక్కో రైలు వస్తే ప్లాట్‌ఫారమ్ దగ్గర 2 రైళ్లకు సరిపడా మంది ఉంటున్నారు.మెట్రో టైమింగ్స్ పెంచాలని, ప్రతి 3 నిమిషాలకు ఒక రైలు వచ్చేలా చేయాలని, ప్రతి రైలుకు మూడు కోచ్‌లు కాకుండా ఆరు కోచ్‌లతో నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మెట్రోరైళ్ల సంఖ్యను పెంచితే ప్రయాణికులకు మేలు జరుగుతుంది.

### జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఆమ్రపాలికి పూర్తి బాధ్యతలు



**హైదరాబాద్, ఆగస్టు 20,ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పూర్తిస్థాయిలో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా ఉన్న అమ్రపాలి ప్రస్తుతం జిహెచ్ఎంసి కమిషనర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరిస్తున్నారు. మూసీనది అభివృద్ధి సంస్థ ,హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీగా ఆమె ఇప్పటివరకు అదనపు బాధ్యతలల్లో ఉన్నారు. తాజాగా మూసీ అభివృద్ధి సంస్థ ఎండీగా పురపాలశాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్‌కు అదనపు బాధ్యతలు కేటాయించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించగా హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాత్సవను ప్రభుత్వం నియమించింది. అలాగే హైదరాబాద్ జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధకిఆరి మయాంక్ మిత్తల్ నియమితులయ్యారు. దీంతో అమ్రపాలి జిహెచ్ఎంసి కమిషనర్‌గా పూర్తిస్థాయిలో కొనసాగనున్నారు.

### జలమండలి ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్‌గా మయాంక్ మిట్టల్

**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త :** జలమండలి ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్‌గా మయాండ్ మిట్టల్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. సుంకిశాల ఘటననేపథ్యంలో ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ సత్యనారాయణను బదిలీ చేసింది. ఈ స్థానం ఖాళీ కావడంతో నారాయణపేటలో అదనపు కలెక్టర్‌గా ఉన్న మయాంక్ మిట్టల్‌ను జలమండలి ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

### వినాయక మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : ఎసిపి సర్దార్‌సింగ్

**బేగంపేట, ఆగస్టు 20,ప్రభాతవార్త :** వినాయక మండపాల వద్ద నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహంకాళీ ఏసీపీ సర్దార్ సింగ్ అన్నారు. మంగళవారం విశ్వకర్మభవన్ ఫంక్షన్ హాలులో మహం కాళీ పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సర్ధార్‌సింగ్ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే ప్రమాదాల నివా రణ కోసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇన్స్‌పెక్టర్ పరుశు రాం మాట్లాడుతూ పోలీసులు జారీ చేసిన సూచనలు నిర్వహకులు తప్పక పాటించాలన్నారు.అలాగే మండపాల వద్ద పోలీసు,అత్యవసర నెంబర్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వస్తువులు గుర్తించినట్లైతే వెంటనే సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. అలాగే డీజేలకు అనుమతి లేద న్నారు. సౌండ్ బాక్సులను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. శాంతియుత వాతావరణంలో వేడుకలు జరిగేలా నిర్వహకులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ సమావేశంలో గణేష్ మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

# భాగ్యనగరంలో భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- నీటి ఉధృతికి కొట్టుకుపోయిన వ్యక్తి మృతి
- కొట్టుకుపోయిన బైక్‌లు, కార్లు
- పంజాగుట్ట సుఖ్‌నివాస్ అపార్ట్‌మెంట్ వద్ద పిడుగుపడి ధ్వంసమైన కారు
- పాత బస్తీలో పలు ప్రాంతాల్లో నాలాలు పొంగి ఇళ్లల్లోకి చేరిన వరద నీరు.
- తీవ్ర ఇబ్బందులకు గురైన ప్రజలు





**బేగంపేట ఆగస్టు 20, ప్రభాతవార్త :** భారీ వర్షం కురిసిందంటే చాలు భాగ్యనగరం చిగురు టాకులా వణికిపోతుంది. ప్రధాన రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి.కొన్నిప్రాంతాల్లో రోడ్లపైన రెండున్నర అడుగుల మేర నీరు నిల్చిపోయి వాహ నాల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారుతుంది. దీనికితోడు లోతట్టు ప్రాంతాల ప్రజలు, నాలా పరివాహక ప్రాంతాల ప్రజల పరిస్థితి మరింత అధ్వానంగా మారుతుంది. ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గడచిన రెండు రోజులుగా హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు మరోసారి నగరం అతలాకుతలమైంది. పలు ప్రాంతాల్లో సగటున 10 సెం.మీల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ నగరానికి వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావొద్దంటూ అధికారులు హెచ్చరించారు.వర్షం కురుస్తున్న సమయంలో పార్శిగుట్ట వినోభా కాలనీకి చెందిన విజయ్(43) ఇంటి నుంచి బయటకు వచ్చి వరద నీటిలో కొట్టుకుపోయాడు. అతడు రోజువారీ కూలీగా స్థానికులు అనుమానిస్తున్నారు. పంజాగుట్టలోని సుఖ్‌నివాస్ అపార్ట్ మెంట్ వద్ద షెడ్డుపైన పిడుగు పడటంతో కారు ధ్వంసమైంది. ఎల్‌బి స్డేడియం ప్రహరీ గోడ కూలిపోయింది. బషీర్‌బాగ్ సీసీఎస్ పాత కార్యాలయానికి ఆనుకొని ఉన్న గోడ కూలడంతో అక్కడే పార్కుచేసిన పోలీసు వాహనాలు ధ్వంసమయ్యాయి.లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. పాతబస్తీ చాంద్రాయణగుట్ట, బండ్లగూడా మధ్య రోడ్లపై భారీగా వర్షపు నీరు నిల్చిపోవడంతో పలు వాహనాలు రోడ్డు మధ్యలో నిల్చిపోయాయి. భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. రాంగనగర్‌లో ఓ ద్విచక్ర వాహనదారుడు నీటి ఉధృతిలో ప్రయాణించే సాహసంచేసి వరదలో కొట్టుకుపోయాడు. సుమారు 8 అడుగుల ఎత్తువరకు వరద నీరు రావడంతో రెండు కార్లు, ద్విచక్ర వాహనాలు వరదనీటిలో కొట్టుకుపోయాయి. మంగళవారం తెల్లవారు జామున గం 5.30 నిల నుంచి వర్షం కురవడంతో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి వెనుక వైపు నుంచి భారీ వరద నీరు వచ్చి చేరింది. దీంతో బాపూజీ నగర్, రాంనగర్, వినోభా కాలనీ, గంగపుత్రకాలనీ తదితర లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. పార్శిగుట్ట వినోభా కాలనీలో ఉంటున్న ఒక వ్యక్తి వరద వస్తున్న సమయంలో బయటకు వచ్చాడని, ఆ వరద నీటిలో కొట్టుకు పోయాడని స్థానికులు తెలియజేసారు. గతంలో 20ఏళ్ల క్రితం కూడా ఇదేవిధంగా వరద నీటి ప్రవాహం వచ్చిం దని వారు గుర్తు చేసారు. వరద నీరు వెళ్లడానికి సులువుగా మార్గాలు లేని కారణంగానే 10 అడుగుల మేర వరద నీటి ఉధృతి ప్రవాహిస్తుందని స్థానికులు ఆరోపించారు. నగరంలో మురుగు వరద నీటి వ్యవస్థను ప్రతి వర్షా కాలంలో మెరుగు పర్చు తామంటూ అధికారులు ఒక వైపు పేర్కొంటుండగా అది ఆచరణలో అమలు కాక పోతుండటంతోనే ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు జంట నగరాలలో ఉన్న మురుగు, వరదనీటి వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతిఏటా వర్షాకాలంలో మురుగు నీటి కాల్వల్లో పూడికతీత పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా పనులలో పారదర్శకత లోపించడంవల్లే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కనీసం ప్రధాన రోడ్లపై నీరు నిల్చి ఉండకుండా చూడటంలో అధికారులు ఘోరంగా వైఫల్యం చెందుతున్నారన్న ఆరోపణలున్నాయి. వర్షా కాలంలో ముందస్తు జాగ్రత్తలపై నిర్వహిస్తున్న సమావేశాలు సైతం మొక్కుబడిగా మారుతున్నా యన్న విమర్శలున్నాయి. ఇదిలా ఉండగా కొన్ని ప్రాంతాల్లో వరద నీటి కోసం నిర్మించిన లైన్లలో స్థానిక అధికారులు డ్రైనేజీ లైన్లను కలుపుతుండ టంతో వర్షం కురిసిన సమయంలో ఇలాంటి సమ స్యలు ఉత్పన్నమవుతున్నా యన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.బేగంపేట నుంచి ఫతేనగర్ మీదుగా బల్కంపేట, కూకట్‌పల్లి, సనత్‌నగర్‌ల వైపు వెళ్లే మార్గంలో ఉన్న అండర్ పాస్‌లో భారీఎత్తున వరద నీరు చేరడంతో ఉదయం సమయంలో ఆ మార్గం గుండా వాహనాల రాకపోకలను నిషేదించారు. మరోమార్గంవైపు వాహనాలను మళ్లించారు. ఆ తరువాత జీహెచ్ఎంసీ అధికారులు ఆ ప్రాంతానికి చేరుకుని నీటిని మళ్లించడంతో ఆ మార్గంలో యధావిధంగా వాహనాల రాకపోకలు సాగాయి. నగరం నడిబొడ్డున ఉన్న బేగంపేట బ్రాహ్మణవాడీ, అల్లంతోట బాయి, మయూరిమార్గ్, చికోటి గార్డెన్, ప్రకాష్‌నగర్, ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లు కూకట్‌పల్లి నాలా పరివాహక ప్రాంతం కావడంతో నాలాలో నీటి ఉధృతి పెరిగిందంటే చాలు ఇళ్ల నుంచి నాలాలోకి వేసిన పైపులైన్ల ద్వారా నాలా నీరు రిటన్ వచ్చి ఇళ్లలోకి చేరు తుంది. బ్రాహ్మణవాడీ లైన్ నెంబర్ 1లో నీటి ప్రవాహానికి ఓ గోడ అడ్డుగా మారడంతో ఆ లైన్ లో నివాసం ఉండే వారి ఇళ్లు నీట మునిగిపో తున్నాయి.ఇళ్లలో నుంచి వారు బయటకు రాలేని పరిస్థితి నెలకొంటుంది.ఈ సమస్యను ఎన్ని సార్లు అధికారులకు విన్న వించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.వడ్డెర బస్తీతో పాటు నాలాకు ఆనుకుని ఉన్న బ్రాహ్మణవాడీ 9 లైన్లలోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంటుందని స్థానికులు వాపోతున్నారు.

**బేగంపేట మార్గంలో తప్పని ట్రాఫిక్ తిప్పలు...**

బేగంపేట అంటేనే ప్రతి వాహన దారుడికి ఠక్కున గుర్తుకు వచ్చేది ట్రాఫిక్ జాం, సికింద్రాబాద్ హైదరాబాద్‌ను కలిపే ప్రధాన రహదారి బేగంపేట అటు మినిస్టర్ రోడ్డు మీదుగా ట్యాంకు బండ్, నెక్లెస్ రోడ్డుకు చేరుకోవచ్చు. ముఖ్యంగా బేగంపేట విమానాశ్రయం నుంచి ముఖ్యమంత్రి, గవర్నర్, ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు తదితరులు ప్రయాణించే మార్గం. వివి ఐపీలు వస్తున్నారంటే చాలు ఈ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. వారు వచ్చిన సమయంలో వాహనాలను నిలిపివేస్తుంటారు. నిమిషానికి పదుల సంఖ్యలో వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. అలాంటిది విఐపీల రాక పోకల సమయంలో వాహనాలను నిలిపివేస్తే కొద్ది సేపటికే అటు పంజాగుట్ట గ్రీన్‌ల్యాండ్స్ జంక్షన్, ఇటు ఫతేనగర్ రోడ్డు,అటు సికింద్రాబాద్ వరకు వాపనాలు నిల్చిపోతుంటాయి. ఉదయం, సాయంత్రం ఈ మార్గంలో చాలా రద్దీగా వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వర్షాకాలంలో విఐపీ మూవ్‌మెంట్ ఇక బంపర్ టూ బంపర్ ట్రాఫిక్ నడుస్తుంది. అయితే రసూల్‌పురా జంక్షన్ నుంచి ద్విచక్ర వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మయూరి మార్గ్‌కు చేరుకోవచ్చు.మధ్యలో నల్లీ శిల్ప్స్ గల్లీ. ప్యాంటలూన్స్ గల్లీల నుంచి కూడా ప్రధాన రోడ్డు కు చేరుకోవచ్చు.అయితే ట్రాఫిక్ అధికారులకు ఈ సమస్యపై సరైన అవ గాహన లేకపోవడంతో ప్రధాన రోడ్డుపైన ట్రాఫిక్ బారీగా నిల్చిపోయి ట్రాఫిక్ జాంకు కారణ మవుతుంది.

**మరో రెండు రోజుల పాటు వర్షాలు...**

హైదరాబాద్ నగరంలో మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని బేగంపేట వాతావరణశాఖ అధికారులు తెలియజేసారు. నార్త్ ఇంటీరియర్ కర్నాటక నుంచి కొమిరిన్ వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతుంది. దీని ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.గడచిన 24 గంటల్లో అత్యధికంగా యూసఫ్‌గూడా 12.5సెం.మీలు, ఉప్పల్ 12.1సెం.మీలు, రాజేంద్రనగర్ 11.9సెం.మీలు సరూర్‌నగర్‌లో11 సెం.మీల వర్షపాతం,హకీంపేట 10సెం.మీలు, షేక్‌పేట 9సెం.మీ. మేడ్చల్ 9సెం.మీ. హిమాయత్ నగర్ 8సెం.మీలు,షంషాబాద్ 8సెం.మీ, గోల్కొండ 7 సెం.మీ.ఛార్మినార్ 7సెం.మీలు వర్షపాతం నమోదైంది.





## ఎసిబి వలలో జల మండలి మేనేజర్

### రూ.30.వేలు లంచం తీసుకుంటూ పట్టుబడి స్ఫూర్తిరెడ్డి

**నార్సింగి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** నల్లా కనెక్షన్ కోసం రూ.30 వేలు లంచం తీసుకుంటున్న జల మండలి మణికొండ మేనేజర్ స్ఫూర్తి రెడ్డిని మంగళవారం ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విషయం తెలుసుకున్న మణికొండ మున్సిపల్ ప్రజలు సంతోషంను వ్యక్తం చేస్తున్నారు. సదరు అధికారిణిని ఏసీబీకి పట్టించిన ఉపేంద్ర నాథ్‌రెడ్డి ధైర్యాన్ని స్థానికులు మెచ్చుకుంటున్నారు. అవినీతిపట్ల ఎవరో ఒకరు ముందుకు వచ్చి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తేనే అధికారులు లంచాలకు పోకుండా విధులు నిర్వహిస్తారని స్థానికులు పేర్కొంటున్నారు. వివరాలలోకి వెళితే... మణికొండ మున్సిపల్ నెక్‌నాంపూర్ గ్రామం వెంకటేశ్వర కాలనీకి చెందిన ఉపేంద్రనాథ్‌రెడ్డి తన ఇంటికి నూతన నల్లా కనెక్షన్ కావాలని మణికొండ జల మండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డిని కలిశారు. కానీ ఆమె కాలయాపన చేసింది. తన అసిస్టెంట్ ద్వారా లంచం కావాలని ఉపేంద్రనాథ్‌రెడ్డిని అడిగించింది. రూ.30.వేల లంచం తీసుకొని నల్లా కనెక్షన్ ఇచ్చేందుకు మేనేజర్ స్ఫూర్తిరెడ్డి అంగీకరించింది. దీంతో ఎలాగైనా ఈ అవినీతి అధికారిని ఏసీబీ అధికారులకు పట్టించాలని భావించిన ఉపేంద్రనాథ్‌రెడ్డి ఏసీబీ అధికారులను సంప్రదించి తన వద్ద ఉన్న ఆధారాలను చూపించాడు. దీంతో ఏసీబీ అధికారులు రంగులో ముంచిన రూ.30.వేలను ఉపేంద్రనాథ్‌రెడ్డికి అందజేసి మేనేజర్‌కు ఇవ్వాలని సూచించారు. అధికారుల సూచనల మేరకు మంగళవారం ఉపేంద్రనాథ్‌రెడ్డి డబ్బులు ఇస్తానని స్ఫూర్తిరెడ్డికి ఫోన్ చేయగా తన అసిస్టెంట్ నవీన్‌గౌడ్‌కు ఇవ్వాలని సూచించింది. నవీన్‌గౌడ్ రూ.30.వేలను తీసుకొని మేనేజర్‌కు ఇచ్చాడు. వెంటనే ఏసీబీ అధికారులు వీరిని చుట్టుముట్టి నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరి ఇద్దరి చేతివేలి ముద్రలు ఆ డబ్బులపై పడ్డాయి. వీరిద్దరిని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ముందు హాజరు పరిచ్చారు. పని చేసేందుకు ఏ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే వెంటనే 1064 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.



రూ.30.వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ జల మండలి మణికొండ మేనేజర్ స్ఫూర్తిరెడ్డి

## అక్రమ నిర్మాణాలపై కొరఢా

### - చిత్రపురి కాలనీలో భారీ విల్లాలు నేలమట్టం

**నార్సింగి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో టౌన్‌ప్లానింగ్ అధికారి సంతోష్‌సింగ్ అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తున్నారు. గత నెల రోజుల నుంచి అనుమతికి మించి నిర్మించిన శ్లాబులను గ్యాస్ కట్టర్ల సహయాంతో కూల్చి వేయించారు. నెల రోజుల వ్యవధిలో సుమారు 15.శ్లాబులు కూల్చారు. మంగళవారం ఏకంగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో వెలిసిన విల్లాలను నేలమట్టం చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా ఈ నిర్మాణాలు జరిగాయని, నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదని, చట్టాన్ని ఉల్లంఘించడం వల్లనే సదరు విల్లాలను భారీ జేసీబీలతో కూల్చడం జరిగిందని టిపిఓ వివరించారు. ఈ కూల్చివేతలు చేయవద్దని అనేక మంది ఒత్తిడి తెచ్చారని, ఎక్కడా వెనక్కి తగ్గకుండా నా విధులకు న్యాయం చేశానని టిపిఓ సంతోష్‌సింగ్ స్పష్టం చేశారు. టౌన్‌ప్లానింగ్ నిబంధనల మేరకు భవనాలు నిర్మించుకోవాలని, ఉల్లంఘనలకు పాల్పడితే ఊరుకునేది లేదని, భారీ నష్టంను చవి చూస్తారని హెచ్చరించినా వినని వారు మూల్యం చెల్లించుకోక తప్పడం లేదన్నారు. మణికొండలో టిపిఓగా నేను ఉన్నంత వరకు ఎక్కడా అక్రమ నిర్మాణాలకు మద్దతు తెలిపేది లేదని, బిల్డర్లు, పౌరులంతా జాగరూకులై టౌన్‌ప్లానింగ్ నిబంధనలు పాటించాలని, అనుమతి పొందిన మేరకే నిర్మాణాలు చేపట్టాలని టిపిఓ స్పష్టం చేశారు. టిపిఓ చర్యల పట్ల అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారంతా హడలిపోతున్నారు. ఎక్కడా తగ్గడంలేదని, ఎప్పుడు మా నిర్మాణాలు కూలుస్తారోనని భయంభయంతో రోజులు వెల్లదీస్తున్నారు. సామాన్య పౌరులు మాత్రం నిక్కచ్చిగా వ్యవహరించే ఇలాంటి అధికారులు ఉంటేనే అక్రమార్కులలో భయం పుడుతుందని, కొంతైనా తప్పులు చేయకుండా వెనకడుగు వేస్తారని పేర్కొన్నాంటున్నారు. చిత్రపురి కాలనీతో పాటు ఎక్కడ అక్రమ నిర్మాణాలు ఉన్నా నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని టిపిఓ స్పష్టం చేశారు.



చిత్రపురి కాలనీలో విల్లాలను కూల్చి వేస్తున్న దృశ్యం

## పంజగుట్టలో పిడుగు.. దగ్ధమైన కారు

**పంజగుట్ట, ఆగస్టు 20(ప్రభాతవార్త):** నగరంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షానికి తోడు మంగళవారం తెల్లవారు జామున పిడుగు పడడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.పంజగుట్ట కాలనీలోని సుఖ్‌నివాస్ అపార్ట్‌మెంట్ రెయిలింగ్‌పై మంగళవారం ఉదయం పెద్దఎత్తున ఉరుములు, మెరుపులతో పిడుగు పడిందని స్థానికులు తెలిపారు. తెల్లవారే సమయంకావడం, పైగా భారీ వర్షం పడుతుండడంతో అందరూ ఇళ్ళలోనే ఉండిపోయారు. ఒక్కసారిగా పెద్ద శబ్దం అవడంతో ఏం జరిగిందో అర్థంకాక తీవ్ర భయాందోళనలకు గురయ్యామని అపార్ట్‌మెంట్ వాసులు తెలిపారు. అదృష్టవశాత్తూ ఎవరూ బయట లేకపోవడంతో ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. రెయిలింగ్ పక్కన పార్క్ చేసిన కారు దగ్ధమైంది. కరెంటు వైర్లు పూర్తిగా తెగిపోయాయి.సంఘటనా స్థలానికి వెంటనే అధికారులు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

## వరదనీటిలో కొట్టుకుపోయిన వ్యక్తి మృతి

**ముషీరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఇంటి బయట నిద్రిస్తున్న వ్యక్తి వరదనీటిలో కొట్టుకుపోయి మృతి చెందిన ఘటన ముషీరాబాద్ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పార్శిగుట్టకు చెందిన విజయ్ (42) వివాహం కాకపోవటంతో సోదరులతో కలసి ఉండేవాడు. సోమవారం రాత్రి ఎప్పటిలాగే ఒంటరిగా ఇంటి బయట అరుగుపై నిద్రిస్తూ ఉండగా ఒక్కసారిగా వరదనీరు రావటంతో విజయ్ కొట్టుకుపోయాడు. వరద నీటిలో ఆశీర్వాద్ అపార్ట్‌మెంట్ వద్ద కారుకు చిక్కుకుని ఉన్న విజయ్‌ను గుర్తించిన స్థానికులు వారాసిగూడ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు విజయ్ మృతదేహాన్ని బయటకు తీశారు. వరద నీటిలో ఊపిరి ఆడక విజయ్ మృతి చెందినట్లు భావిస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విషయం తెలిసిన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ రవి కుమార్, డిఈ సన్నీ తదితరులు లోతట్లు ప్రాంతాలలో పర్యటించారు.

## యువతిని ఢీకొట్టిన స్కూల్ బస్సు

**అత్తాపూర్ ఆగస్టు 20,ప్రభాతవార్త :** యువతిని స్కూల్ బస్సు ఢీకొట్టిన ఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు వివరాల ప్రకారం...వర్షం పడుతుండడంతో అత్తాపూర్‌కు చెందిన హారిక పిల్లర్ నెంబర్ 130 వద్ద కింద వెయిటింగ్ చేస్తుంది.ఈ క్రమంలో ఒక్కసారిగా ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు యువతిని ఢీకొట్టింది.దీంతో యువతికి తీవ్ర గాయాలు అవ్వడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు.